
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 194 | గురువారం 19 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

ఆటపాటల్లో సమానత్వం.. బాలల హక్కులకు పెద్దపీట!





ఆర్డీటీ ఆధ్వర్యంలో ఘనంగా సమ్మిళిత బాలల హక్కుల వారోత్సవాలు

అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో రెండు రోజుల వేడుకలు ఘనంగా ప్రారంభం..

500 మంది విద్యార్థుల సందడి

39 గ్రామాల్లో వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు..

3 వేల మందికి పైగా చిన్నారులకు బాలల హక్కులపై అవగాహనలి

ఆర్డిటి డైరెక్టర్ విశా ఫెర్రర్ మంచో ఫెర్రర్

అంకుశం స్పోర్ట్స్, అనంతపురం, నవంబర్ 19:

ప్రతి చిన్నారికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గత 5 5 సంవత్సరాలకు పైగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి చిన్నారులను గుర్తించి వారికి సమాన అవకాశాలు ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని ఆర్డిటి డైరెక్టర్ విశా ఫెర్రర్ అన్నారు అనంతపురం నగరంలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీసీపీసీఆర్) సంయుక్త ఆధ్వర్యంలో సమ్మిళిత బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 'మై డే.. మై రైట్స్.. మై ఫ్యూచర్' (నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్తు) అనే నినాదంతో నవంబర్ 19, 20 తేదీల్లో అనంతపురం స్పోర్ట్స్ విలేజ్, ఆర్డీటీ హైస్కూల్ ఫర్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ ప్రాంగణాల్లో రెండు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ - మిగతా 2లో



సర్పంచ్ ఎన్నికల్లో మంత్రి సతీమణి పోటీ

(అంకుశం, అమరావతి, నవంబర్ 19):



నంద్యాల జిల్లా బనగానపల్లె మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి ఇందిరారెడ్డి గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే తన లక్ష్యమని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. బనగానపల్లె ప్రజల కోరికను గౌరవిస్తూనే సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నట్లు ఇందిరారెడ్డి తెలిపారు. పంచాయతీ పరిధిలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా, అభివృద్ధి సమానంగా సాగేలా పనిచేస్తానని పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల సమర్పణ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ, జనసేన, భాజపా నేతలు పాల్గొన్నారు. బనగానపల్లె మేజర్ పంచాయతీ ఎన్నికల్లో స్వయాన మంత్రి సతీమణి బరిలో ఉండటంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

మూడో విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

(అంకుశం, అమరావతి, నవంబర్ 19):



మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరిస్తారు. 24న నామినేషన్ల పరిశీలన, 27న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. డిసెంబర్ 2న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఓట్ల లెక్కింపు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. మూడో విడతలో 4,240 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఒకే ఆరోగ్యం.. ఒకే కార్యాచరణ

ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ వెల్లడి



(అంకుశం, అమరావతి, నవంబర్ 19):

'ఒకే ఆరోగ్యం -- ఒకే కార్యాచరణ' యాంటీమైక్రోబియల్ నిరోధకతను ఇప్పుడే నివారిద్దాం' అనే నినాదంతో ప్రపంచ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అవగాహన వారోత్సవాలను ఈ నెల 18 నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. ఆర్. వెంకట రమణ వెల్లడించారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో గురువారం వారోత్సవాల అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులు, జంతువులు, వ్యవసాయ రంగంలో యాంటీబయాటిక్స్‌ను అనుచితంగా, అధికంగా ఉపయోగించడం వల్ల సూక్ష్మజీవులలో నిరోధకత పెరిగి అంటువ్యాధులకు చికిత్స చేయడం కష్టతరమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర నిఘా విభాగం (ఎస్ఎస్యూ), సమగ్ర వ్యాధి నిఘా కార్యక్రమం (ఐడీఎస్పీ) ద్వారా ఆరోగ్య నిపుణులు, విద్యార్థులు, రైతులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అర్హత కలిగిన వైద్యుల సూచన మేరకే యాంటీబయాటిక్స్ వాడాలని, సూచించిన మోతాదు, కాలవ్యవధిని పూర్తిగా పాటించాలనన్నారు. వైద్యుల సలహా లేకుండా సొంతంగా మందులు వాడటం, ఇతరుల ప్రిస్క్రిప్షన్లు లేదా మిగిలిపోయిన మందులు ఉపయోగించడం, సాధారణ జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ వాడటం, చికిత్సను మధ్యలో ఆపడం వంటివి చేయకూడదని స్పష్టం చేశారు.

రుక్మిణి కోట వ్యవహారంపై పవన్ కళ్యాణ్ నోరు విప్పాలి

-- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ డిమాండ్

(అంకుశం, అమరావతి, నవంబర్ 19):



ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా సాగిన భారీ కుంభకోణంపై అసలు సూత్రధారి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వై.నాగార్జున యాదవ్ డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుక్మిణి కోట రహస్యం పేరుతో సాగుతున్న ఈ వ్యవహారం కేవలం రూ.7 కోట్ల స్కామ్ కాదని, ఇది రూ.700 కోట్లకు పైగా సాగిన భారీ కుంభకోణమని ఆరోపించారు. ఆ డబ్బులు మంగళగిరి నుంచి లండన్‌కు తరలించి మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. కోట రుక్మిణి ప్రైవేట్ సంస్థలో హెచ్‌ఆర్‌గా పని చేసిన ఒక దిగువ మధ్య తరగతి మహిళ ధరణిని బలిపశువు చేసి, అసలు నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత అంతరంగికురాలు, జనసేన కేంద్ర కార్యాలయ వ్యవహారాల ఉపాధ్యక్షురాలు కోట రుక్మిణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల అమ్మకాలు జరిగాయని ఆధారాలతో బయట పెట్టాం. దీనిపై సమాధానం చెప్పాల్సింది పోయి బూతులతో విరుచుకుపడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నోరు ఎందుకు మెదపడం లేదని నాగార్జునయాదవ్ ప్రశ్నించారు.

ధర్మవరం 6వ వార్డులో బీజేపీలోకి భారీగా చేరికలు.. 50 కుటుంబాలు పార్టీలో చేరిక

అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 19 మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధి, ప్రజాసేవకు ఆకర్షితులై బీజేపీలో చేరిన 50 కుటుంబాలు ధర్మవరం పట్టణంలోని 6వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, మంత్రి సత్యకుమార్ యాదవ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గురువారం బీజేపీలో చేరాయి. 6వ వార్డు బీజేపీ ఇన్‌చార్జి సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శివప్ప, మళ్లీ శెట్టి మురళి, లచ్చి, బుట్ట హరితో పాటు సుమారు 50 కుటుంబాలు పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... బీజేపీ కుటుంబంలోకి చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, జాతీయత, సుపరిపాలన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై విశేష గుర్తింపు పొందుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వివిధ వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అలాగే మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం నియోజకవర్గంలో



చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తూ పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా అందరూ కృషి చేస్తూ పనిచేయాలని హరీష్ బాబు తెలిపారు.

ఉరవకొండ ఎంపీపీగా ఎర్రగుంట్ల నవనీత ఏకగ్రీవ ఎన్నిక

23 ఎంపీటీసీ స్థానాల్లో 20
టీడీపీ కైవసం.. సునాయాసంగా దక్కిన ఎంపీపీ పీఠం
ఫోటో : నూతనంగా ఎన్నికైన ఎంపీపీ నవనీత

అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 19 : ఉరవకొండ మండల పరిషత్ అధ్యక్షురాలిగా తెలుగుదేశం పార్టీకి చెందిన చిన్న ముష్టూరు ఎంపీటీసీ సభ్యురాలు ఎర్రగుంట్ల నవనీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. మండలంలోని మొత్తం 23 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ 20 స్థానాలను కైవసం చేసుకోగా, వైఎస్సార్‌సీపీ మూడు స్థానాల్లో విజయం సాధించింది. దీంతో స్పష్టమైన మెజార్టీ కలిగిన టీడీపీకి ఎంపీపీ పదవి దక్కింది. ఈ నేపథ్యంలో చిన్న ముష్టూరు ఎంపీటీసీ సభ్యురాలు ఎర్రగుంట్ల నవనీతను ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



అంతకుముందు నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎంపీపీగా ఎన్నికైన నవనీతతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాలు రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించి, నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిప్రసాద్ పాల్గొన్నారు. నూతన ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన ఎర్రగుంట్ల నవనీతకు పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

ఎంపిపిగా నాగేశ్వరరావు, వైస్ ఎంపిపిగా శ్రీనివాసరెడ్డి ఎన్నిక

నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డిలను అభినందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 19: బిక్కవోలు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో బిక్కవోలు మండలం ఎంపిపి శ్రీ అనుసూరి నాగేశ్వరరావు, బిక్కవోలు మండలం వైస్ ఎంపిపి ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి గార్లతో ప్రమాణస్వీకారం చేయించిన రిటర్నింగ్ అధికారి నాగేష్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్. ఈసందర్భంగా బిక్కవోలు మండలంలో నూతనంగా ఎన్నికైన ఎంపిటిసిలను, బిక్కవోలు మండలం ఎంపిపి శ్రీ అనుసూరి నాగేశ్వరరావు, బిక్కవోలు మండలం వైస్ ఎంపిపి ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి గార్లను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు,అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఉన్నారు.

అనపర్తి కూటమిసర్పంచ్ అభ్యర్థిగా మీసాల శ్రీనివాస్ నామినేషన్



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 19: అనపర్తి సర్పంచ్ అభ్యర్థిగా కూటమి తరపున నామినేషన్ దాఖలు చేసిన మీసాల శ్రీనివాస్ వాసు కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి టిడిపి నాయకుడు కొవ్వూరి వెంకటరామారెడ్డి దొరబాబు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లలో బుల్ రన్.. 83,000 దాటిన సెన్సెక్స్, నిఫ్టీ జోరు!

సెన్సెక్స్ 989 పాయింట్లు పెరిగి 83,021 వద్ద ముగింపు
286 పాయింట్ల లాభంతో 25,514కు చేరిన నిఫ్టీ
ఆటో రంగం జోరు.. 4 శాతానికి పైగా పెరిగిన నిఫ్టీ ఆటో సూచీ
సరికొత్త ఆల్‌టైమ్ హై 63,053.25ను తాకిన నిఫ్టీ బ్యాంక్
విదేశీ పెట్టుబడులు, ముడిచమురు ధరల తగ్గింపు మార్కెట్లకు ఊతం



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో దూసుకెళ్లాయి. ఆటోమొబైల్, బ్యాంకింగ్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాల షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో ప్రధాన సూచీలు ఒక శాతానికి పైగా పుంజుకున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 989.94 పాయింట్లు (1.21 శాతం) ఎగబాకి 83,021.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 286.35 పాయింట్లు (1.14 శాతం) లాభపడి తిరిగి 25,514.30 స్థాయిని చేరుకుంది. ఆటో రంగ షేర్లు మార్కెట్ ర్యాలీకి ప్రధాన చోదక శక్తిగా నిలిచాయి. నిఫ్టీ ఆటో సూచీ ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 4 శాతానికి పైగా పెరిగి ట్రెండ్‌ను నడిపించింది. మారుతి సుజుకి, ఐషర్ మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు భారీ లాభాలతో ముందువరుసలో నిలిచాయి. అటు బ్యాంకింగ్ రంగం సైతం సరికొత్త చరిత్ర సృష్టించింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ జీవితకాల గరిష్ఠ స్థాయి 63,053.25ను తాకి సరికొత్త రికార్డు నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంకులు, ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లలోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) నిరంతర పెట్టుబడులు, అంతర్జాతీయంగా తగ్గుముఖం పట్టిన ముడిచమురు, రాగి ధరలు భారత మార్కెట్లకు బలమైన మద్దతుగా నిలిచాయి. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల ఆందోళనలతో ఐటీ రంగం కాస్త ఒత్తిడికి లోనైనప్పటికీ, దేశీయ డిమాండ్‌తో ముడిపడి ఉన్న రంగాలపై మదుపర్లు ఆసక్తి చూపించారు. సాంకేతికంగా నిఫ్టీ 25,500 స్థాయిని దాటి నిలకడగా కొనసాగితే రాబోయే రోజుల్లో 25,800 నుంచి 26,000 స్థాయిలను తాకే అవకాశం ఉందని, కింద వైపు 25,400 స్థాయి తక్షణ మద్దతుగా పనిచేస్తుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఆటపాటల్లో సమానత్వం.. బాలల హక్కులకు పెద్దపీట!

000-మొదటిపేజీ తరువాయి

విశా ఫెర్రర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది దివ్యాంగ, ఇతర విద్యార్థులతో పాటు 100 మంది సిబ్బంది పాల్గొంటున్నారు. మొదటి రోజు అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లోని నాలుగు మైదానాల్లో 15 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. 50 మీటర్ల బ్లైండ్ వాక్, 100 మీటర్ల పరుగు పందెం, బ్లైండ్ క్రికెట్, డాడ్జ్ బాల్, పాసింగ్ బాల్, సర్కిల్ ఖో-ఖో, టగ్ ఆఫ్ వార్, బాలబాలికల క్రికెట్ ఫైనల్స్ తదితర పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్రీడలతో పాటు వినోద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, స్నేహభావం, సమానత్వ భావనలను పెంపొందించేలా కార్యక్రమాలను రూపొందించారు. దివ్యాంగులు, ఇతర విద్యార్థులు అనే భేదం లేకుండా అందరూ ఒకే వేదికపై కలిసిమెలిసి పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం అనంతపురం నగరానికే పరిమితం కాకుండా ఆర్డీటీ ఆధ్వర్యంలో 39 గ్రామాల్లో వారం రోజుల పాటు బాలల హక్కుల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా 3,000 మందికి పైగా గ్రామీణ ప్రాంతాల చిన్నారులకు బాలల హక్కులు, బాధ్యతలు, సమాన అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఏపీ ఎస్‌సీపీసీఆర్ గౌరవ సభ్యులు చల్లా మధుసూదనరావు, ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విషా ఫెర్రర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మల్లికార్జున్, ఆర్డీటీ వికలాంగుల అభివృద్ధి విభాగం డైరెక్టర్ కె.ఎం. రఫీక్, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి చల్లా మధుసూదనరావు మాట్లాడుతూ.. ఆటపాటల ద్వారా స్వేచ్ఛ, సమానత్వంతో అందరికీ ఆనందాన్ని పంచుతున్న ఈ చిన్నారులు ప్రత్యేక అవసరాలు గలవారు మాత్రమే కాదని, వారంతా అసలైన చిచ్చర పిడుగులని అభివర్ణించారు. ఆర్డీటీ అందిస్తున్న సమగ్ర విద్యతో పిల్లలు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారని, బాలల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆర్డీటీ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విషా ఫెర్రర్ మాట్లాడుతూ.. ఆనందంగా జీవించడం ప్రతి చిన్నారి హక్కు అని పేర్కొన్నారు. స్పీచ్ అండ్ హియరింగ్ పాఠశాల, సమ్మిళిత పాఠశాలల విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారిలో స్నేహభావం పెంపొందించడంతో పాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి చిన్నారికి హక్కులు.. ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు.. ప్రతి చిన్నారికి ఉజ్వల భవిష్యత్తు అందించాలనే గొప్ప లక్ష్యంతో ఆర్డీటీ నిర్వహిస్తున్న ఈ వేడుకలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.

డిసెంబరు 13న అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత కంఠస్థ పోటీలు

అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 19 టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో డిసెంబరు 13వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించనున్నారు. టీటీడీ విద్యాసంస్థలతో పాటు తిరుపతి జిల్లాలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. భగవద్గీతలోని 6వ అధ్యాయం ధ్యానయోగంపై 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు, 18వ అధ్యాయం మోక్ష సన్యాసయోగం పై 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. ఆసక్తి గల విద్యార్థులు డిసెంబరు 13వ తేదీ ఉదయం 9 గంటలకు అన్నమాచార్య కళామందిరానికి హాజరుకావాలి. మరిన్ని వివరాలకు 9676615643, 8500049345 నంబర్లలో సంప్రదించవచ్చు. అలాగే, ఆయా పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలల్లో పోటీలు నిర్వహించి, ఒక్కొక్క విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థుల వివరాలను డిసెంబరు 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అన్నమాచార్య కళామందిరంలోని ప్రోగ్రాం అసిస్టెంట్‌కు లేదా హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యాలయంలో సంబంధిత విభాగానికి అందజేయాలి. వివరాలను ష్ణఃజూజూ.జూతీఅత్ంఏస్ర్తమ్ఖిఅశ్రీ.ఎశీఏ కు కూడా పంపవచ్చు. ఈ పోటీల్లో విజేతలకు డిసెంబరు 20వ తేదీన గీతా జయంతి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు అన్నమాచార్య కళామందిరంలో బహుమతులు ప్రదానం చేస్తారు.

నవంబర్ 23 నుండి 25వ తేదీ వరకు టీటీడీ వస్త్రాల ఆన్‌లైన్ ఈ-వేలం

అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 19 తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన కొత్త న్యూ ఆర్ట్ సిల్క్ చీరలను టీటీడీ నవంబర్ 23 నుండి 25వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా ఈ-వేలం నిర్వహించనుంది. మొత్తం 115 లాట్ల న్యూ ఆర్ట్ సిల్క్ చీరలను ఈ-వేలం ఐడీ నంబర్లు 28814 నుండి 28819 వరకు ఆన్‌లైన్‌లో వేలం వేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న ఆసక్తి గల బిడ్డర్లు ఈ ఆన్‌లైన్ వేలంలో పాల్గొనవచ్చు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం ఆసక్తి గల వారు తిరుపతిలోని టీటీడీ హరేకృష్ణ మార్గ్‌లో ఉన్న జనరల్ మేనేజర్ (వేలములు) కార్యాలయం లేదా ఏఈవో (వేలములు) కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. అలాగే, టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా 0877-2264429 ఫోన్ నంబర్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు.

నవంబరు 24న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో కార్తీక దీపోత్సవం

అంకుశం న్యూస్ తిరుపతి నవంబరు 19 తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో నవంబరు 24న కార్తీక దీపోత్సవం ఘనంగా జరుగనుంది. సాయంత్రం 6.30 గంటలకు శ్రీ పుండరీకవల్లి అమ్మవారి ఆలయం నుండి కార్తీక దీపం, వస్త్రాలను ఆలయ ప్రాకారంలో ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ గోవిందరాజస్వామివారికి సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఆలయం, ఉపాలయాల్లో కార్తీక దీపం వెలిగించనున్నారు. శ్రీ కోదండరామాలయంలో తిరుపతి శ్రీ కోదండరామాలయంలో నవంబరు 24న సాయంత్రం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా రాత్రి 8 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని శ్రీ పుండరీకవల్లి అమ్మవారి సన్నిధి నుండి ఆలయ మర్యాదలతో పడి, కార్తీకదీపం, నూతన వస్త్రాలను ఊరేగింపుగా కోదండరామాలయానికి తీసుకువచ్చి కార్తీక దీపాలు వెలిగిస్తారు.

ఘనంగా యాజ్ఞవల్క్య మహర్షి జయంతి వేడుకలు

తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 19: అనపర్తి పాత ఊర్లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.నాగదేవర వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాహ్మణుల కుల దైవం, కాణ్వశాఖ గురువు, శ్రీ మైత్రేయి కాత్యాయని సమేత శ్రీ యాజ్ఞవల్క్య మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సకల శాస్త్ర నిష్ణాతుడు, సూర్యనారాయణుని, సరస్వతిని ప్రత్యక్షం చేసుకున్న యాజ్ఞవల్క్య మహర్షి జన్మించిన పుణ్యతిథి ఈరోజు రావడంతో జయంతి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగదేవర నరసింహమూర్తి, నాగదేవర సూరిబాబు, వాసురెడ్డి, సతీష్, సంగీత, అపర్ణ తదితరులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ఎంపిపిగా వీరవెంకట సత్యవేణి,వైస్ ఎంపిపిగా శివరామారెడ్డి ఎన్నిక

ఎంపీపీ, వైస్ ఎంపీపీలను అభినందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ నవంబర్ 19: కాకినాడ జిల్లా పెదపూడి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో పెదపూడి మండల ఎంపిపి గా ఎన్నికైన శ్రీమతి పుట్టా వీర వెంకట సత్యవేణి, పెదపూడి మండల వైస్ ఎంపిపి గా ఎన్నికైన శ్రీ తమలశీపూడి శివరామారెడ్డికు ధృవీకరణ పత్రాలు అందచేసిన రిటర్నింగ్ అధికారి ప్రసాద్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ నరేంద్ర రెడ్డి. పెదపూడి మండలంలో నూతనంగా ఎన్నికైన ఎంపిటిసిలను, పెదపూడి మండల ఎంపిపి శ్రీమతి పుట్టా వీర వెంకట సత్యవేణి, పెదపూడి మండల వైస్ ఎంపిపి శ్రీ తమలశీపూడి శివరామారెడ్డిను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ఉన్నారు.

విడపనకల్ మండల ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోయ లీలావతి మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు

అంకుశం న్యూస్ విడపనకల్

నవంబర్ 19 : విడపనకల్ మండల ఎంపీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా బోయ లీలావతి ఎన్నికయ్యారు. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు గాను 15 టిడిపి విజయం సాధించడంతో స్పష్టమైన మెజార్టీ టిడిపికి రావడంతో ఎంపీపీ ఎన్నిక టీడీపీకి దక్కింది. ఎంపికైన అనంతరం పెద్ద కౌకుంట్ల గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు నియోజకవర్గంలో రెపరెపలాడిన పచ్చ జెండా

6మండలాల్లోనూ ఎంపీపీ, వైస్ ఎంపీపీ పీఠాలు కైవసం

ఎంపీపీలు, ఎంపీటీసీలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత







అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 19 రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. నియోజకవర్గ పరిధిలోని మొత్తం ఆరు మండలాల్లోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఏకపక్షంగా ఘన విజయం సాధించి క్లీన్‌స్వీప్ చేశారు. ఎక్కడా ఎలాంటి చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు కూడా చోటుచేసుకోకుండా, పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ప్రక్రియ మరియు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు జరిగింది. ఎన్నికల ప్రక్రియకు ముందు ఉదయం వెంకటాపురంలోని తన నివాసంలో రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మండల ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించే ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం, అనంతరం జరిగే ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నికల విధివిధానాలపై వారికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం అనంతరం ఎంపీటీసీ సభ్యులందరూ కలిసి పరిటాల రవీంద్ర ఘాట్‌ను సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి నాయకులు, కార్యకర్తల కోలాహలం నడుమ ఆయా మండల కేంద్రాలకు బయలుదేరి వెళ్లి ప్రమాణ స్వీకారోత్సవాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గాల వివరాలను పరిశీలిస్తే.. ఆత్మకూరు మండల ఎంపీపీగా మదిగుబ్బ మల్లికార్జున రెడ్డి, వైస్ ఎంపీపీగా ముట్టాల బోయ గీతారాణి ఎన్నికై బాధ్యతలు స్వీకరించగా, అనంతపురం రూరల్ మండల ఎంపీపీగా చల్లా జయకృష్ణ, వైస్ ఎంపీపీగా అనంతపురం అర్బన్ నుంచి ఉదయ శంకర్ ఎన్నికయ్యారు. అలాగే రాప్తాడు మండల ఎంపీపీగా దగ్గుబాటి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీగా తలారి బోయ శివయ్య ప్రమాణ స్వీకారం చేయగా, కనగానపల్లి మండల ఎంపీపీగా యాతం పోతలయ్య, వైస్ ఎంపీపీగా శివపురం కురుబ ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఇక చెన్నేకొత్తపల్లి మండల ఎంపీపీగా దండు ఓబులేసు, వైస్ ఎంపీపీగా బోయ శీలం ఫణీంద్ర బాధ్యతలు చేపట్టగా, రామగిరి మండల ఎంపీపీగా కురుబ సుధాకర్, వైస్ ఎంపీపీగా పోలేపల్లి తిమ్మానాయుడు ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఇలా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ టీడీపీ అభ్యర్థులే ఎంపీపీ, వైస్ ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. రామగిరి మండల కేంద్రంలో నిర్వహించిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు మరియు ఎంపీటీసీ సభ్యులను ఆమె శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీపై ప్రజలు ఎంతో నమ్మకం ఉంచి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ అఖండ విజయాన్ని అందించారన్నారు. ఈ విజయం మనపై బాధ్యతను మరింత పెంచిందని, నూతన ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మంచి పాలన అందించాలని ఆమె దిశానిర్దేశం చేశారు..

రాప్తాడు ఎంపీపీగా దగ్గుపాటి శ్రీనివాసులు

-వైస్ ఎంపీపీగా తలారి శివయ్య ఏకగ్రీవ ఎన్నిక





?రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 19 నియోజకవర్గ కేంద్రమైన రాప్తాడు మండల పరిషత్ అధ్యక్షుడిగా (ఎంపీపీ) ఎం. బండమీదపల్లి గ్రామానికి చెందిన దగ్గుపాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా (వైస్ ఎంపీపీ) రాప్తాడుకు చెందిన తలారి శివయ్య ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి ఎం. రవి అధ్యక్షతన, ఎంపీడీవో బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ?ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు జానగొండ నాగేంద్రమ్మ (హంపాపురం), పసుపుల రుక్మిణి (గొందిరెడ్డిపల్లి), కునుతూరు మల్లేశ్వరమ్మ (బొమ్మపర్తి), రొద్దం లక్ష్మీదేవి (పాలచెర్ల), బండి శివయ్య (ప్రసన్నాయపల్లి-2), ప్రతాప్ మౌళి (ఎర్రగుంట), పామాల రామకృష్ణయ్య (ఎం. చెర్లోపల్లి) పాల్గొని ఎంపీపీ, వైస్ ఎంపీపీలను ఎన్నుకున్నారు. అలాగే సమావేశంలో మరూరు, ప్రసన్నాయపల్లి-1 ఎంపీటీసీ సభ్యులు రాజుల అలీషా పాల్గొన్నారు. కాగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కో-ఆప్షన్ సభ్యుడి ఎన్నికను మరోసారి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

కూటమి అభ్యర్థి రంగమ్మకు మద్దతుగా నిలవండి



మంచూరు సూర్యనారాయణ రెడ్డి .పోరుమామిళ్ల, నవంబర్ 19(అంకుశం పత్రిక): మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంగమ్మ విజయాన్ని కాంక్షిస్తూ... బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గురువారం పోరుమామిళ్ల పట్టణంలోని బంగ్లా వీధిలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పంచాయితీలో ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కూటమి అభ్యర్థి అయిన రంగమ్మకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.

జాబితా లో లేని ఓటర్లకు మరో అవకాశం

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

అంకుశం న్యూస్ పుట్టపర్తి నవంబర్ 19: శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోచిరునామాలలో అందుబాటులో ఉండటం, ఎస్.ఐ.ఆర్ సమయంలో పెద్ద సంఖ్యలో ఓటర్ల జాబితా నుండి తొలగించారని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో అనేక వ్యతిరేక కథనాలు మరియు రాజకీయ పార్టీల నుండి ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో తీసుకున్న నిర్ణయం. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సందర్భంగా, ఎన్యూమరేషన్ ఫారమ్‌లు తిరిగి సమర్పించినందున, 31.07.2026న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ల జాబితాలోని ఓటర్లను ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ లేదా డూప్లికెట్ గా పేర్కొన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో, ఈ ఓటర్ల తుది ఓటర్ల జాబితా (ఫైనల్ రోల్) లో తమ పేర్లను చేర్చుకోవడానికి భారత ఎన్నికల సంఘం మరొక అవకాశం కల్పించింది. ఈ ఓటర్ల జాబితాల పోలింగ్ స్టేషన్, పంచాయతీ లేదా మున్సిపల్ కార్యాలయం, కార్యాలయాలు మరియు ప్రధాన ఎన్నికల అధికారి (జఙూ) అధికారిక వెబ్‌సైట్ లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ ఓటర్ల కోసం ఎన్యూమరేషన్ ఫారమ్ లు మళ్ళీ ముద్రించబడిన దీూాల ద్వారా భౌతికంగా లేదా సంప్రదింపు వివరాలు అందుబాటులో ఉన్నాయి పూర్తి చేసిన ఈ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను ఓటరు సంతకంతో సంబంధిత జు=ూా, ూాజు=ూా లేదా దీూాకి భౌతికంగా (స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా) సమర్పించాలి. ఓటర్లు తమ ప్రస్తుత జ్రూ×జ నంబర్‌ను ఉపయోగించి జుజ× వెబ్‌సైట్ / యాప్ ద్వారా కూడా తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు / పూరించవచ్చు. ఫారమ్ సమర్పణ విధానం-- సరిగ్గా పూరించిన ఎన్యూమరేషన్ ఫారమ్ (అనుబంధం) తో పాటు స్టేట్‌మెంట్ (అనుబంధం- దీ) ను సంబంధిత జు=ూా, ూాజు=ూా లేదా దీూా భౌతికంగా (స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా) సమర్పించాలి, లేదా యాప్/వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలి. మన రాష్ట్రంలో నివాసం మారిన ఓటర్లకు ఫారం- 8 సమర్పించాల్సిన అవసరం లేదు. ఎన్యూమరేషన్ ఫారమ్ (అనుబంధం-) తో పాటు స్టేట్‌మెంట్ (అనుబంధం-జ) మరియు చెల్లుబాటు అయ్యే చిరునామా రుజువును తమ కొత్త అసెంబ్లీ నియోజకవర్గం యొక్క కి సమర్పించాలి. 30.11.2026 వరకు ఎన్యూమరేషన్ ఫారంలు పంపిణీ మరియు సేకరించడం జరుగుతుంది. పరిశీలన మరియు ఆమోదం తర్వాత, ఓటరు యొక్క అసలు జ్రూ×జ నంబర్ యథాతథంగా ఉంచబడుతుంది మరియు 22.12.2026 నాడు ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో నమోదు చేయబడుతుంది. ముఖ్య గమనిక: ూ×= సమయంలో



కొత్తగా నమోదు కోసం ఇప్పటికే ఫారమ్-6 సమర్పించిన ఓటర్లు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.ూాూాణ ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారమ్ల సమర్పణకు సంబంధించి ఏదైనా సమాచారం కోసం, జుజ× వెబ్‌సైట్/యాప్‌లోని "దీూాతో ఒక కాల్‌ని బుక్ చేయండి" ఫీచర్ను కలిగి ఉంది.

అనంతపురం రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

ఎంపీపీగా చల్లా జయకృష్ణ, వైస్ ఎంపీపీగా ఉదయ్ శంకర్ బాధ్యతల స్వీకరణ





అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 19 అనంతపురం రూరల్ మండల పరిషత్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సందడి వాతావరణంలో జరిగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండల ఎంపీపీగా చల్లా జయకృష్ణ, వైస్ ఎంపీపీగా ఉదయ్ శంకర్ ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా తమ పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీ మరియు ఎంపీటీసీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో పార్టీ నాయకులు, కార్యకర్తల కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో, ఆశయాలతో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మీ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసేందుకు నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులందరూ ఒకే తాటిపైకి వచ్చి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడి ఇంటికి చేరవేస్తూ, అవినీతి రహిత, పారదర్శక పాలనను అందించి మీ గ్రామాలను, కాలనీలను జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

గడప గడపకు ఆదిత్య రెడ్డి...

అర్షియా గెలుపే లక్ష్యం.!



పోరుమామిళ్ల, నవంబర్ 19(అంకుశం పత్రిక): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మేజర్ పంచాయితీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న షేక్ అర్షియా విజయాన్ని కాంక్షిస్తూ... గురువారం ఎన్నికల రథసారథి, యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీరామ్‌నగర్, సాయిబాబా గుడి వీధి, స్టార్ స్కూల్, బెస్త వీధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ షేక్ అర్షియాకు ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించాలని అభ్యర్థించారు. అర్షియాను సర్పంచ్‌గా గెలిపిస్తే పోరుమామిళ్ల పంచాయితీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

అనపర్తి మండల ఎంపిపిగా పోతంశెట్టి, వైస్ ఎంపిపిగా తాడి ఎన్నిక

సుభాషిణి,మాధవిలను అభినందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 19: అనపర్తి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో అనపర్తి మండలంలో నూతనంగా ఎన్నికైన ఎంపిటిసిలతో ప్రమాణస్వీకారం చేయించిన రిటర్నింగ్ అధికారి ప్రేమ కుమార్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ అనిల్ కుమార్. ఈసందర్భంగా అనపర్తి మండలంలో నూతనంగా ఎన్నికైన ఎంపిటిసిలను, అనపర్తి ఎంపిపి శ్రీమతి పోతంశెట్టి సుభాషిణి, వైస్ ఎంపిపి శ్రీమతి తాడి మాధవి లను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు,అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఉన్నారు.

ధర్మవరం లో ప్రత్యేక బియ్యం కౌంటర్ ద్వారా ధరణి ఖచీవీ బియ్యం విక్రయాలు

అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 19 శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం మండలంలోని ప్రజల సౌకర్యార్థం దుర్గమ్మ గుడి మున్సిపల్ స్థాల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం కౌంటర్ ద్వారా ధరణి ఖచీవీ రకం బియ్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగింది. ఈ ప్రత్యేక బియ్యం కౌంటర్‌లో మొత్తం 644 బస్తాల బియ్యం, ఒక్కో బస్తాలో 26 కిలోల చొప్పున మొత్తం 16,744 కిలోల బియ్యం విక్రయానికి అందుబాటులో ఉంచడం జరిగింది. ఒక్కో 26 కిలోల బస్తా ధర రూ.1,300/-గా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వంశీకృష్ణారెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి, శ్రీ సత్యసాయి జిల్లా, శ్రీ ఎస్. దేవరాజు, తహసీల్దార్, ధర్మవరం, శ్రీ పి. రమణబాబు, సీడీఎస్‌టీ ఇన్‌చార్జ్, ధర్మవరం మండలం, శ్రీ రవి శేఖర్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి, ధర్మవరం మరియు ప్రత్యేక బియ్యం కౌంటర్ నిర్వాహకులు శ్రీ ఎం. ధర్మతేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి బియ్యం విక్రయాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని, విక్రయించే ప్రతి బస్తాకు సంబంధించి కొనుగోలుదారుల నుంచి సరైన రసీదు మరియు అంగీకార పత్రం తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని నిర్ణీత ధరకు అందించడంతో పాటు, పారదర్శకంగా మరియు సక్రమంగా విక్రయాలు జరిగేలా అధికారులు తగిన చర్యలు చేపట్టారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం

-ఎంపీపీ దగ్గుపాటి శ్రీనివాసులు



రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 19 నియోజకవర్గ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని ఎంపీపీ దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు. గురువారం ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీగా తనకు అవకాశం కల్పించిన దగ్గుపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కు, మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మండల నాయకులు, కార్యకర్తల అండదండలతో ప్రజాసేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టమనిన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ రాప్తాడు మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు తాగునీరు, రహదారులు, విద్య, వైద్య రంగాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, రైతులు మరియు మహిళల సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తూ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

ధర్మవరం మండల పరిషత్ ఎంపీపీగా గొట్లూరు శ్రీనివాసులు ఎన్నిక!



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 19 ధర్మవరం మండల పరిషత్ ఎంపీపీగా గొట్లూరు శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక! ధర్మవరం మండల పరిషత్ వైస్ ఎంపీపీగా పోతుకుంటకు చెందిన అంగజాల రాజు ఎన్నిక! ఎంపీపీ,వైస్ ఎంపీపీ ఎన్నికతో ధర్మవరం మండల పరిషత్‌లో టీడీపీ కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు! నూతనంగా ఎన్నికైన ఎంపీపీ గొట్లూరు శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ అంగజాల రాజుకు నాయకులు, కార్యకర్తల అభినందనలు! ధర్మవరం మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని నూతన ఎంపీపీ,వైస్ ఎంపీపీ వెల్లడి!

పోలింగ్ కౌంటింగ్ రోజుల్లో స్కూళ్లకు సెలవులు

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ పంపిణీ కేంద్రాలు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కలిగిన పాఠశాలలు, కళాశాలలు ఇతర సంస్థలకు పోలింగ్ మరియు అంతకు ముందు రోజు సెలవులు... జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్ 19, 2026: శ్రీ సత్యసాయి జిల్లాలో 2026 సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్ల కోసం పాఠశాలలు, కళాశాలల భవనాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, ఆయా విద్యా సంస్థలు మరియు ఇతర సంస్థలకు స్థానిక సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లా పరిధిలో పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా మరియు పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంస్థలకు క్రింది తేదీల్లో సెలవులు ప్రకటించడమైనది. 25-11-2026: మొదటి విడత పోలింగ్ ముందు రోజు 26-11-2026: మొదటి విడత పోలింగ్రోజు28-11-2026:రెండో విడత పోలింగ్ ముందు రోజు 01-12-2026: మూడో విడత పోలింగ్ ముందు రోజు 02-12-2026: మూడో విడత పోలింగ్ రోజు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు సజావుగా చేపట్టేందుకు, పై తేదీల్లో సంబంధిత పాఠశాలలు, కళాశాలలకు మరియు ఇతర సంస్థలకు స్థానిక సెలవులు వర్తిస్తాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనపర్తి పంచాయతీ వైయస్ఆర్‌సీపీసర్పంచ్ అభ్యర్థినిగా శ్రీమతి చిట్టూరి సీతారత్నం నామినేషన్



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ నవంబర్ 19: అనపర్తి పంచాయతీ సర్పంచ్ పదవికి వైయస్ఆర్‌సీపీ అభ్యర్థినిగా శ్రీమతి చిట్టూరి సీతారత్నం గురువారం నామినేషన్ పత్రాలను అనపర్తి పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పదవులు హోదా కోసం కాదు.. ప్రజలకు సేవ చేసే బాధ్యత

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 19 ఎన్టీఆర్ జిల్లాకంచికచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికతో పాటు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోగంటి శివ నాగమల్లేశ్వరి కంచికచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) ఎన్నిక కాగా, జనసేన పార్టీకి చెందిన త్రివేణి నాయిని ఉపాధ్యక్షురాలిగా (వైస్ ఎంపీపీ) ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులుగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. పదవులు అనేవి కేవలం హోదా, గుర్తింపు కోసం కాదని, ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో మండల ప్రజా పరిషత్ కీలక పాత్ర పోషించాలని, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను



క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నూతన పాలకవర్గం చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులు పనిచేస్తూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.



రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, గ్రామాల అభ్యున్నతి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా నూతన పాలకవర్గం ముందుకు సాగాలని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు.[పజలు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కంచికచర్ల మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నందిగామ నియోజకవర్గ ఇన్చార్జి, కనకదుర్గ అమ్మవారి ఆలయ ధర్మకర్తల సభ్యురాలు తంబళ్లపల్లి రమాదేవి, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు మండల పార్టీ అధ్యక్షులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

"మ్యూజియం చూద్దాం రండి"(హెరిటేజ్ వాక్)

అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 19 అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ప్రపంచ వారసత్వారోత్సవాల్లో భాగంగా హెరిటేజ్ వాక్ నిర్వహించారు ప్రపంచ వారసత్వ వారోత్సవాలు 2026 లో భాగంగా ఈరోజు అనగా 19-11-2026, "మ్యూజియం చూద్దాం రండి" అనే కార్యక్రమము భారీ ర్యాలీగా ఉదయము 9 గంటలకు గూడీచీ కళాశాల నుంచి ప్రారంభమై పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు మరియు ప్రదర్శనశాల శాఖ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సూయశ్ కుమార్ ఐఏఎస్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మ్యూజియంలో, ఆదిమ మనుషుల కాలం నాటి నుండి 19వ శతాబ్దం వరకు కాలక్రమేణ అనంతపురం జిల్లా చరిత్ర తెలుసుకోవడం మాత్రమే కాకుండా, అనంతపురం యొక్క ఘనమైన చరిత్ర మరియు సంస్కృతి వారసత్వ విలువలను కాపాడటం మాత్రమే కాకుండా, భావితరాల వారికి అందించే ఉద్దేశంలో భాగంగా ఈ మ్యూజియం చూద్దాం రండి అనే కార్యక్రమము ఈరోజు సాగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మాట్లాడుతూ, నిత్యజీవితంలో మనం నైతిక విలువలతో కూడిన మరియు ఉన్నత ప్రమాణాలతో కూడిన జీవన విధానం కొనసాగించాలంటే మన వారసత్వపు విలువల్ని మనం అనుసరించాలి అలాగే మన వారసత్వ కట్టడాలని భావితరాల వారికి సైతం పరిరక్షించే విధంగా మనము నడుచుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర పురావస్తు మరి ప్రదర్శనశాల శాఖ సహాయ సంచాలకులు శ్రీ యం. స్వామి నాయక్ మాట్లాడుతూ, మన అనంతపురం యొక్క ఘనమైన చరిత్ర



పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మ్యూజియంలో ఉందని అలాగే మ్యూజియంలో సందర్శించటం ద్వారా మన చరిత్ర వారసత్వం సంస్కృతి తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ కో కన్వీనర్ శ్రీ పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ అనంతపురం యొక్క ఘనమైన వారసత్వ చరిత్రకు నిలయమని, మన చరిత్రను మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యంగా యువత మీద ఉందని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మరో సభ్యులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మన అనంతపురం జిల్లాలో, శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి కంటే ముందు ఆ తర్వాత వెలసిన అనేక చారిత్రాత్మక కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువత మీద ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఇంటెక్స్ సభ్యులు మరియు ప్రముఖ రచయిత శ్రీ మురళీకృష్ణ మాట్లాడుతూ, వారసత్వాన్ని పరిరక్షించడం మరియు భావితరాలని అందించడంలో పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్ రియాజుద్దీన్ తెలుగు పద్యాలు విద్యార్థులకు వినిపించారు. తెలుగు సాహితి



ప్రముఖులకు శ్రీ జాగర్లమూడి శ్యామసుందర శాస్త్రి మాట్లాడుతూ, వాంంంరసత్వ పరిరక్షించడంలో యువత ముందుండాలని, నేటి తరానికి మాత్రమే కాకుండా భావితరాల వారికి సైతం వారసత్వాన్ని అందించాలంటే యువకులు కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఇతర సభ్యులు జూటూరి షరీఫ్, సూర్యనారాయణ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, సాధు శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గూడీచీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సరిత, చీఫ్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి భార్గవి, ప్రముఖ తెలుగు అధ్యాపకులు శ్రీ నగరూరు రసూల్ అనంతపురం మీద చారిత్రాత్మక వైభవంతో కూడిన చక్కటి కవితా సందేశాన్ని విద్యార్థులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ సభ్యులు శ్రీమతి జయంతి మరియు శ్రీమతి శ్రీవల్లి మాట్లాడుతూ, వారసత్వాన్ని పరిరక్షించడంలో మహిళల పాత్ర కీలకమని తన పిల్లలకు కేవలం పాఠశాలనుంచే విద్యాబుద్ధులు మాత్రమే కాకుండా ప్రతి కుటుంబంలో వారసత్వ నైతిక విలువలను బోధించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు జానపద గేయాలు తెలుగు పద్యాలతో అనంతపురం యొక్క చారిత్రాత్మక వారసత్వ వైభవాన్ని స్ఫూర్తిదాయకంగా గుర్తు చేసుకున్నారు.

కాలుష్య రహిత శ్రీ సత్యసాయి జిల్లా నిర్మాణం

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో 70 విద్యార్థి బృందాల భాగస్వామ్యం రాష్ట్రస్థాయి ప్రదర్శనకు 7 ఉత్తమ ప్రాజెక్టుల ఎంపిక

అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్ 19: నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం కొత్తచెర్వు జెడ్పిహెచ్ పాఠశాల బాలురు లో నిర్వహించిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (చీజూజ) జిల్లా స్థాయి ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, తమ చుట్టూ ఉన్న స్థానిక పర్యావరణ పరిస్థితులను నిశితంగా గమనించాలని సూచించారు. ప్రకృతికి హాని కలిగించని పర్యావరణహితమైన వస్తువులను తయారు చేయడంపై దృష్టి సారించాలని, తద్వారా శ్రీ



సత్యసాయి జిల్లాను ఒక ఆదర్శవంతమైన, కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను ఆయన పరిశీలించి, వారి సృజనాత్మకతను అభినందించారు. జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి మొత్తం 70 బృందాలుగా విద్యార్థులు తాము రూపొందించిన వినూత్న పరిశోధనా ప్రాజెక్టులతో ఈ ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నట్లు కార్యక్రమ సమన్వయకర్త జగదీష్, అకాడమిక్ సమన్వయకర్త శ్రీనివాసరావు తెలిపారు.



ప్రదర్శించిన ప్రాజెక్టులలో ప్రతిభ కనబరిచిన ఏడు (7) ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జ్యూరీ సభ్యులుగా మంజుల, మహేంద్ర రెడ్డి, జయశంకర్, ముబారక్, మనోహర్, ప్రవీణ్, సురేష్ వ్యవహరించారని జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ముగింపు సమావేశంలో డిఇఓ క్రిష్టప్ప, ప్రధానోపాధ్యాయులు గోపాల్, వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి (వీజూ) జయచంద్ర, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంపీటీసీల విజయం ప్రజల నమ్మకానికి నిదర్శనం

పార్టీలకతీతంగా ధర్మవరం మండల అభివృద్ధికి కృషి చేస్తాం

నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి

అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 19 ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఘన విజయం చేకూర్చిన ధర్మవరం మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉంటూ; మంత్రి సత్యకుమార్ చొరవ, టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మార్గదర్శకత్వం, జనసేన ప్రధాన కార్యదర్శి చిలక0 మధుసూదన్ రెడ్డి సహకారంతో ధర్మవరం మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని నేతలు తెలిపారు. సాగునీరు, తాగునీరు, రోడ్ల నిర్మాణం, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలతో మమేకమై పనిచేయడం వల్లే ఈ ఎన్నికల్లో విజయం సాధ్యమైందని స్పష్టం చేశారు. ఈ విజయాన్ని చూసి పొంగిపోకుండా, మరింత బాధ్యతతో పనిచేస్తామని నేతలు తెలిపారు. రాబోయే ఐదేళ్ల కాలంలో కూటమి తరఫున ఎంపీపీగా ఎన్నికైన శ్రీనివాస్ ని, అలాగే కూటమిలోని జనసేన, బీజేపీ ఎంపీటీసీలను కలుపుకుని ముందుకు సాగుతామన్నారు. కుల,



మత, వర్గ, పార్టీ భేదాలకు అతీతంగా---గెలిచిన చోట, గెలవని చోట కూడా సమాన దృష్టితో చూస్తూ ధర్మవరం మండల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటామని టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తరఫున మండల కమిటీ నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు మండల ప్రధాన కార్యదర్శి విజయసారథి సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ పాల్గొన్నారు